

# ప్రజలు పునరావాస కేంద్రాలకు రావాలి : కలెక్టర్

( ఆంధ్రప్రభ - విశాఖపట్నం ): ఈ రెండు రోజులూ అనవసర ప్రయాణాలు చేయరాదని, తీర ప్రాంతాలను సందర్శించవద్దని విశాఖ ప్రజలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. మొంథా తుపాను తీవ్ర ప్రభావం చూపనున్న కారణంగా ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని సూచించారు. కొండవాలు ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని కోరారు. అత్యవసరమైతే కంట్రోల్ రూమ్ నెం.0891-2590100, 0891-2590102లను సంప్రదించాలని సూచించారు. అలాగే జీవీఎంసీ పరిధిలోని వాట్సాప్ నెం.96669 09192ను కూడా అనుసరించి సహాయం పొందవచ్చని చెప్పారు. 11 మండలాల పరిధిలో 15 తీర ప్రాంత గ్రామాలు తీవ్రంగా ప్రభావితం కానున్నాయని, ఈ క్రమంలో వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో 500 స్తంభాలు అందుబాటులో ఉన్నాయని, 430 మంది సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. గోస్తనీ, మేఘాద్రి గెడ్డ, గంభీరం రిజర్వాయర్ల వద్ద ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అన్ని సచివాలయాల సిబ్బంది పర్యవేక్షణలో పునరావాస కేంద్రాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. మందులు, ఇతర వసతులు సమకూర్చామని చెప్పారు. ఇండియన్ నేవీ సహాయం కోరామన్నారు. హెలికాప్టర్లను అందుబాటులో ఉంచాలని చెప్పామన్నారు. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలకు సంబంధించి 90 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొనేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు.

# కేజీహెచ్‌కు రూ. 40 లక్షల వైద్యపరికరాలు

- అందించిన రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ సంస్థ
- దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖసిటీ,అక్టోబర్27(ఆంధ్రప్రభ): రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ అన్నారు. రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ ఆధ్వర్యంలో రూ.40 లక్షల విలువైన వైద్య పరికరాలను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే సిహెచ్,వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదగా కేజీహెచ్‌కు అందజేశారు. సోమవారం ఎఎంసీ సెంటినరీ బ్లాక్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ మాట్లాడుతూ రోటరీ క్లబ్లో ఎంతోమంది ప్రముఖులు అనేక రకమైన సేవా కార్యక్రమంలో విరివిగా చేస్తున్నారని తెలియజేశారు. నియోజకవర్గంలో విద్యకు, వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ సందర్భంగా ప్రముఖులకు నియోజకవర్గంలో పలు పాఠశాలలకు, కళాశాలలకు రోటరీ క్లబ్ వారు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు.ఈ వైద్యపరికరాల్లో రెండు వెంటిలేటర్స్, 10 సిరంజి పంప్స్,40 వీల్ చైర్స్,100 కాట్స్, 5రెస్పిరేటరీ హ్యూమిడైఫైర్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండింటెంట్ డాక్టర్ ఐ.వాణి గారు, రోటరీ క్లబ్ పెద్దలు శోభన్ ప్రకాష్,ఎఎంసీ ప్రిన్సిపాల్ సంధ్యాదేవి, జనసేన పార్టీ వార్డ్ అధ్యక్షురాలు యజ్ఞశ్రీ, కూటమి నేతలు జోగి రాజుగారు, మహిగారు, డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ జి.వాసవిలత,సిఎస్ఆర్ఎంవో డాక్టర్ యూ.శ్రీహరి పలువురు వైద్యులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# అలర్ట్‌గా ఉండండి

- ఆదేశాలు మీరకుండా అమలుచేయండి
- నష్టం కష్టం ఎవ్వరికీ కూడదు
- ప్రభుత్వం ఆశయం 100 శాతం నెరవేరాలి
- కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



( ఆంధ్రప్రభ - విశాఖపట్నం )

తుఫాను కారణంగా ఎవ్వరికీ కష్టం నష్టం కలగని విధంగా ప్రజలకు అండగా ఉండాలనే ఆశయం నూరుశాతం నెరవేరాలని కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం జిల్లా అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పలు అంశాలపై ఆదేశాలు జారీ చేసారు. కొండవాలు ప్రాంతాల్లోని ప్రజలను పోలీసుల సహకారంతో సమీప పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. మేఘాద్రి గెడ్డ సమీప, దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.డ్రైన్ల స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.పెట్రోల్ బంకుల్లో ఇంధనం సరిపడా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.గోపాలపట్నం పరిధిలో ఒక ఇల్లు గోడ కూలినట్లు ప్రత్యేక అధికారి జె. మాధవి కలెక్టర్ కు తెలిపారు.ఆ ఇంటిలో ఉండే వారిని తక్షణమే పునరావాస కేంద్రానికి తరలించాలని కలెక్టర్ ఆదేశం జారీ చేసారు. అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లో జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలనీ కలెక్టర్ ఆదేశించారు. పునరావాస కేంద్రాల వద్ద అవసరమైతే మొబైల్ టాయిలెట్స్ ను పెట్టాలనీ సూచించారు. అందరికీ కంట్రోల్ రూమ్ నంబర్లు తెలిసేలా ప్రచారం కల్పించాలన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం కలిగి ఉండాలని సూచన చేసారు. ప్రభావిత ప్రాంతాల్లో ఉండే ప్రజలను మంగళవారం మధ్యాహ్నం లోపు తరలించాలన్నారు. జీవీఎంసీ సహకారంతో హోర్డింగులను తొలగించాలనీ, అన్ని మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఒక్కొక్కరితో మాట్లాడి అక్కడి తాజా పరిస్థితిపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలుసుకున్నారు.

# తుఫాన్ పట్ల రైతులకు ఉద్యానశాఖాధికారి సూచనలు



భీమునిపట్నం, అక్టోబర్27(ఆంధ్రప్రభ)ః తుఫానులులో తోటలు పెంపకం రైతులు తీసుకోవాల్సిన జాగ్రతలు ఉద్యాన శాఖ అధికారి భాను పుష్పా లీలావతి పలు సూచనలు చేశారు. బొప్పాయి రైతులు చెట్లకు కర్రలు కట్టి గాలికిపడిపోకుండా చూసు కో వాలన్నారు. తోటల్లో నీరు నిల్వ ఉండ కుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. నీరు నిల్వతో మొక్కదుంప కుళ్ళి కాయలు దెబ్బతింటాయని వివరించారు. కొబ్బరి తోటలలో నీరు నిల్వ కాకుండా కచ్చా డ్రైన్ త్రవి నీరు బయటకు పంపించాలన్నారు. నీరు నిల్వ పరిస్థితిలో అధికార్లు సూచనలు అనుసరించి తగు మందులు ఉపయోగించాలని ఉద్యానవన అధికారి భాను పుష్ప లీలావతి రైతులకు తెలిపారు.

# విద్యుత్ పునరుద్ధరణకు ఏపీఈపీడీసీఎల్ సిద్ధం

## ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి

విశాఖపట్నం, అక్టోబర్ 27(ఆంధ్రప్రభ): మొంథా తుపాను ప్రభావంతో విద్యుత్ సరఫరా వ్యవస్థలో ఏర్పడే అంతరాయాలను అత్యంత వేగంగా పునరుద్ధరించేందుకు ఏపీఈపీడీసీఎల్ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు సోమవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖలకు సూచనలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తిన వెంటనే గంటల వ్యవధిలోనే పునరుద్ధరణ చేపట్టాలని, దీనికి అవసరమైన సిబ్బంది, వనరులు, సామాగ్రి సర్వసన్నద్ధంగా ఉన్నాయని తెలిపారు.సంస్థ పరిధిలోని 11 జిల్లాల అధికారులను ముందుగానే అప్రమత్తం చేశామని, ముఖ్యంగా తుపాను ప్రభావిత ప్రాంతాలైన కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, విశాఖపట్నం, అనకాపల్లి, ఏ.ఎస్.ఆర్. పాడేరు జిల్లాల్లో ప్రతి మండలానికి పునరుద్ధరణ చర్యల కోసం విస్తృత ఏర్పాట్లు చేశామని తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ చర్యల కోసం సుమారు 15,000 విద్యుత్ స్తంభాలు, 950 ట్రాన్స్ఫార్మర్లు, 115 క్రేన్లు, 80 జేసీబీలు, 144 వైర్‌లెస్ హ్యాండ్‌సెట్లు, 285 పవర్‌సాలు, 254 పోల్ డ్రిల్లింగ్ యంత్రాలు మరియు మొబైల్ డీటీఆర్ రిపేర్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. తుపాను పునరుద్ధరణ చర్యలు పూర్తయ్యే వరకు ఉద్యోగుల సెలవులను రద్దు చేసినట్లు చెప్పారు.సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్ టి.వి. సూర్యప్రకాష్ కాకినాడ, కోనసీమ జిల్లాల్లో పర్యటిస్తూ అధికారులకు సూచనలు అందిస్తున్నారని తెలిపారు. అవసరమైన మెటీరియల్ తరలింపును ప్రాజెక్ట్స్ డైరెక్టర్ టి. వనజ కార్పొరేట్ కార్యాలయం నుండి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.పునరుద్ధరణ చర్యలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు సీజీఎం ఎల్. మహేంద్రనాధ్



(కోనసీ), ఎల్. దైవప్రసాద్ (కాకినా), ఎస్. రాజాబాబు (పశ్చిమ గోదావరి), ఎస్. విజయ్ ప్రతాప్ (అనకాపల్లి) జిల్లాలకు ప్రత్యేక అధికారులుగా నియమించామని పేర్కొన్నారు.సంస్థ పరిధిలోని ఇతర జిల్లాల నుండి సుమారు 7,000 మంది సిబ్బంది అవసరమైన సామాగ్రిని పెద్దఎత్తున తుపాన్ ప్రభావిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. రాష్ట్రంలోని ఇతర విద్యుత్ సంస్థల నుండి కూడా సుమారు 2,000 మంది సిబ్బంది సహాయక చర్యల కోసం చేరుకున్నారని, ఈ ప్రక్రియను సీజీఎం వి. విజయలలిత పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.అత్యవసర సేవలైన తుపాను సహాయక కేంద్రాలు, హాస్పిటళ్లు, మొబైల్ టవర్లు, సబ్ స్టేషన్లు మొదలైన వాటికి నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు జనరేటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.వర్షాల సమయంలో ఉరుములు, పిడుగులు పడుతున్నప్పుడు విద్యుత్ ఉపకరణాలను వినియోగించకూడదని, తెగిపడిన వైర్లు, స్తంభాలు, చెట్ల కొమ్మల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.తుపాను ప్రభావంతో ఏర్పడే విద్యుత్ అంతరాయాలకు సంబంధించిన సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1912 లేదా స్థానిక కంట్రోల్ రూమ్ నంబర్లకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.


## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(భారత ప్రభుత్వ సంస్థ)

ప్రాంతీయ కార్యాలయం: ప్లాట్ నెం.108-బి, 1వ అంతస్తు, యూనిట్-7, సూర్య నగర్, గోపబంధు స్క్వేర్ దగ్గర, భువనేశ్వర్-751003. ఇమెయిల్ : recoverybhubro@centralbank.co.in

**ఇ-వేలం అమ్మకం ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8 (6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఋణగ్రహీతలు / హామీదారులు చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము వసూలు కొరకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే నిర్మాణాత్మకంగా / భౌతికంగా స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా ఆధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై దిగువ తెలిపిన తేదిన న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు/తనఖాదారులు ఇందుమూలముగా సూచించటమైనది. రిజర్వు ధర, ధరావత్తు మరియు స్థిరాస్తి వివరములు దిగువ తెలుపబడినవి.

బ్రాంచ్ పేరు : బెర్‌హంపూర్

ఋణగ్రహీతల పేర్లు & చిరునామా : 1. మెస్సర్స్ లక్ష్మి ఆక్వా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ బూరుగుపల్లి రవి కుమార్, చిరునామా 1 : ఏపి/పిఓ - గిరిసోల సురల గ్రామం, బెర్హంపూర్ జిల్లా-గంజాం పిన్-761009 & చిరునామా 2 : ఫ్లాటు నెం.-జిఎఫ్-2, మెరిటియన్ సీ షెల్స్ అపార్ట్‌మెంట్స్, వాల్తేర్ అప్‌ల్యాండ్స్, పిఓ/పియస్- విశాఖపట్నం, రాష్ట్రం-ఆంధ్రప్రదేశ్, పిన్-530003
2. శ్రీ బూరుగుపల్లి రవి కుమార్ (మేనేజింగ్ డైరెక్టర్), తండ్రి : బూరుగుపల్లి నరసింహ మూర్తి, చిరునామా 1: డోర్ నెం.51-1-65/2, ఏయస్ఆర్ నగర్, క్షత్రయ కళ్యాణ మండపం ఎదురుగా, సీతమ్మధార, విశాఖపట్నం, రాష్ట్రం-ఆంధ్రప్రదేశ్, పిన్-530013 & చిరునామా 2: ఫ్లాట్ నెం.జిఎఫ్-2, మెరిడియన్ సీ షెల్స్ అపార్ట్‌మెంట్స్, వాల్తేర్/పిఎస్ అప్‌ల్యాండ్స్, రాష్ట్రం-ఆంధ్రప్రదేశ్, పిన్-530003
3. శ్రీమతి బూరుగపల్లి విజిత (డైరెక్టర్), చిరునామా : డోర్ నెం.51-1-65/2, ఏయస్ఆర్ నగర్, క్షత్రయ కల్యాణ మండపం ఎదురుగా, సీతమ్మధార జిల్లా-విశాఖపట్నం, రాష్ట్రం-ఆంధ్రప్రదేశ్, పిన్-530013

హామీదారు & తనఖాదారు : శ్రీమతి బూరుగుపల్లి విశాలాక్షి, భర్త : బి.నరసింహమూర్తి, చిరునామా: బూరుగుపలి మేనర్, యస్.నెం.-7, ప్లాట్ నెం.114, డోర్ నెం.50-1-65/2 & 50-1-65/2 (1), ఏయస్ఆర్ నగర్, సీతమ్మధార, రేసపువానిపాలెం గ్రామం, క్షత్రియ కళ్యాణ మండపం పక్కన, జిల్లా-విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పిన్-530040.

ఆస్తుల వివరములు : శ్రీమతి బూరుగుపల్లి విశాలాక్షి, భర్త : నరసింహమూర్తి గారి పేరున గల యవదాస్థి.
మౌజా- రేసపువానిపాలెం, ఖాతా నెం.-డోర్ నెం.-50-1-65/2, పాత మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.-46500/1610, కొత్త అసెస్‌మెంట్ నెం.-1086086856, డోర్ నెం.50-1-65/2(1), కొత్త అసెస్‌మెంట్ నెం.1086086861 రేసపువానిపాలెం గ్రామం యొక్క సర్వే నెం.7 పరిధిలోని ప్లాట్ నెం.-114, ఏరియా : 359 చదరపు గజాలు లేదా పత్రం ప్రకారం 300.170 చదరపు మీటర్లు. (స్థలం యొక్క వాస్తవ విస్తీర్ణం ప్రకారం 350 చదరపు గజాలు లేదా 292.645 చదరపు మీటర్లు), తహసీల్ - విశాఖపట్నం, జిల్లా - విశాఖపట్నం.
హద్దులు : ఉత్తరం: ప్లాట్ నెం.115, దక్షిణం : 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, తూర్పు : ప్లాట్ నెం.127, పడమర : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు.

డిమాండ్ నోటీసు తేది నాటికి బకాయి : రూ.3,96,38,234.00 + వడ్డీ & ఖర్చులు

డిమాండ్ నోటీసు తేది 13(2) : తేది.30-12-2024 స్వాధీనత నోటీసు తేది 13(4) : తేది.11-04-2025

రిజర్వు ధర : రూ.4,68,00,000/-, ధరావత్తు : రూ.46,80,000/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/-

ఇ-వేలం తేది & సమయం : 28-11-2025, ఉ॥ 10.00 ని॥ల నుండి సా॥ 04.00 ని॥ల వరకు
10 నిముషాల చొప్పున పొడిగించబడును

ధరావత్తు సమర్పించుటకు ఆఖరు తేది : తేది.28.11.2025 సాయంత్రం 4.00 గం॥ల లేదా ఆ లోపుగా సమర్పించవలెను.

ఆస్తి తనిఖీ చేసుకొనుట కొరకు తేది & సమయం : తేది.24.10.2025 నుండి తేది.27.11.2025 వరకు
ఏదైనా పనిదినములలో కార్యాలయ సమయాల్లో సంబంధిత బ్రాంచ్ హెడ్‌తో సంప్రదించవచ్చును.

1. ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు తమ వివరాలను సర్వీస్ ప్రొవైడర్ https://uat.ebkray.in/psb-alliance-web/bidder-registration వద్ద ముందుగానే నమోదు చేసుకోవాలి మరియు వినియోగదారు ID & పాస్‌వర్డ్‌ను పొందాలి. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు & షరతుల కోసం దయచేసి https://ebkray.in మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ www.centralbankofindia.co.in లో అందించిన లింక్‌ను చూడండి. లాగిన్ ID & పాస్‌వర్డ్‌ను సృష్టించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో సహాయం కోరుకునే ఆసక్తిగల బిడ్డర్లు, దయచేసి URL: https://ebkray.in లోని యూజర్ మాన్యువల్‌ను చూడండి. ఏదైనా మద్దతు కోసం దయచేసి మొబైల్ నెం.82912 20220 & మెయిల్ ఐడి : support.ebkray@psballiance.com కు కాల్ చేయండి
2. ఏదైనా ఆస్తి సంబంధిత ప్రశ్న కోసం, MR.SAMBIT PADHI, బ్రాంచ్ హెడ్, బెర్హంపూర్ బ్రాంచ్, మొబైల్ నెం. : 73810 02135, ఈ-మెయిల్ ఐడి : bmbhub0135@centralbank.co.in వారిని బిడ్డర్లు ఏ పని దినంలోనైనా కార్యాలయ సమయాల్లో సంప్రదించవచ్చు:
3. కొనుగోలుదారు వర్తించే స్టాంప్ సుంకాలు/అదనపు స్టాంప్ సుంకాలు/బదిలీ ఛార్జీలు, ఫీజులు మొదలైనవి మరియు ఎవరికైనా చెల్లించాల్సిన అన్ని చట్టబద్ధమైన/చట్టబద్ధం కాని బకాయిలు, పన్నులు, TDS, రేట్లు, ఫీజులు మొదలైనవి భరించాలి.
4. ఇతర నిబంధనలు మరియు షరతులు వేలం సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

సర్ఫేసీ చట్టం, 2002 యొక్క నియమం 8(6) ప్రకారం చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు నోటీసు

ప్రదేశం : భువనేశ్వర్, తేది : 23.10.2025 సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా